క్లుప్తంగా

76శాతం మందికి పింఛన్ పంపిణీ



జగ్గయ్యపేట అర్బన్: పట్టణంలో వైఎస్సార్ ఆసరా పింఛన్ల పంపిణీ జోరుగా సాగుతోంది. శుక్రవారం తెల్లవారుజాము నుంచే వార్డు వలంటీర్లు పింఛన్‌దారుల ఇళ్లకి వెళ్లి పింఛన్ పంపిణీ చేపట్టారు. 14సచివాలయాల పరిధిలోని 31వార్డుల్లో కలిపి 4,973మంది పింఛన్‌దారులు ఉండగా, 3,756మందికి అనగా 75.53శాతం మందికి పింఛన్ నగదు రూ.1,04,84,750 పంపిణీ చేసినట్లు మున్సిపల్ కమిషనర్ సీహెచ్ నాగమల్లేశ్వరరావు తెలిపారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

వీరులపాడు: బాధిత కుటుంబాలకు కేడీసీసీ బ్యాంకు ఆర్థికసాయం అందిస్తూ అండగా ఉంటోందని వీరులపాడు సొసైటీ చైర్మన్ బొగ్గుల ఓబుల్‌రెడ్డి తెలిపారు. వీరులపాడు గ్రామ సొసైటీ సభ్యుడు అద్దంకి ప్రసాద్ గురువారం అనారోగ్యంతో మృతి చెందడంతో కెడీసీసీ బ్యాంకు ద్వారా మట్టి ఖర్చుల నిమిత్తం మంజూరైన రూ.10వేలను శుక్రవారం కుటుంబసభ్యులకు అందజేశారు. సొసైటీ మాజీ చైర్మన్ వట్టికొండ చంద్రమోహన్, సెక్రటరీ సర్దార్‌సాహెబ్, చాట్ల రవి పాల్గొన్నారు.

నేడు, రేపు ఓటరు నమోదు కార్యక్రమం

నందిగామ: ఎన్నికల సంఘ ఆదేశాల మేరకు నియోజకవర్గంలోని అన్ని పోలింగ్ కేంద్రాలలో శని, ఆదివారాల్లో ప్రత్యేక ఓటరు నమోదు, ప్రచార దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు ఆర్డీఓ పి.సాయిబాబు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ రెండు రోజుల్లో ఉదయం 9గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఆయా పోలింగ్‌కేంద్రాల్లో బీఎల్ఓలు అందుబాటులో ఉంటారన్నారు. 2024 జనవరి ఒకటో తేదీ నాటికి 18ఏళ్లు నిండే యువతీయువకులతోపాటు ఇప్పటికే అర్హత ఉండి ఓటు నమోదు చేయించుకోనివారు ఆయా పోలింగ్ కేంద్రాలకు వెళ్లి ఓటు నమోదుకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఓటరు జాబితాలో అభ్యంతరాలకు సంబంధించి ఫాం-7, సవరణ, ఓటు బదిలీలకు సంబంధించి ఫాం-8ను అందజేయాలని ఆర్డీవో కోరారు.

60మంది రక్తదానం



జగ్గయ్యపేట అర్బన్: స్థానిక హెడీఎఫ్‌సీ బ్యాంక్, విశ్వభారతి కళాశాల, లైఫ్ స్కిల్స్ సంయుక్త ఆధ్వర్యంలో విశ్వభారతి కళాశాలలో శుక్రవారం రక్తదాన శిబిరం నిర్వహించారు. పలు విద్యా సంస్థల యాజమాన్య ప్రతినిధులు రంగాపురం నరసింహారావు, పెనుగొండ రాజీవ్, అబ్బులు, రమేష్ అతిథులుగా పాల్గొని శిబిరాన్ని ప్రారంభించారు. శిబిరంలో హెచ్‌డీఎఫ్‌సీ సిబ్బంది, లైఫ్ స్కిల్, విశ్వభారతి విద్యార్థులు కలిసి మొత్తం 60మంది రక్తదానం చేశారు. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ మేనేజర్ శ్రీకాంత్, విశ్వభారతి ప్రిన్సిపాల్ తిరుపతిరావు, లైఫ్ స్కిల్ ఒకేషనల్ కళాశాల ప్రిన్సిపాల్ వెంకటేశ్వరరాజు, ప్రభుత్వాస్పత్రి బ్లడ్ స్టోరేజ్ సెంటర్ సిబ్బంది పాల్గొన్నారు.

బార్ కౌన్సిల్ చైర్మన్‌కు ఘనసత్కారం



జగ్గయ్యపేట అర్బన్: జగ్గయ్యపేట బార్ అసోసియేషన్‌ను రాష్ట్ర బార్ కౌన్సిల్ చైర్మన్ గంటా రామారావు శుక్రవారం సందర్శించారు. బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. న్యాయవాదులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఇటీవల బార్ కౌన్సిల్ ప్రవేశపెట్టిన రూ.20 వెల్ఫేర్ స్టాంప్ కక్షిదారులకు ఆర్థికంగా భారం అవుతుందని, రాష్ట్ర టైటిల్ గ్యారెంటీ చట్టం-2023 రద్దుకు, న్యాయవాదులకు రక్షణ చట్టం ఏర్పాటుకు కృషిచేయాలని న్యాయవాదులు ఆయనను కోరారు. అర్హులైన న్యాయవాదులకు వెల్ఫేర్ ఫండ్ అందించే సదుపాయం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం రామారావును బార్ సభ్యులు సన్మానించారు. కార్యక్రమంలో బార్ అధ్యక్ష, కార్యదర్శులు ఎ.కాంతారావు, మెట్టెల ఆంజనేయులు, సీనియర్ న్యాయవాదులు ఈవీ జగన్నాథరావు, సామినేని వెంకటేశ్వరరావు, కాసరగడ్డ నాగేశ్వరరావు, పసుపులేటి సత్యశ్రీనివాసరావు, బద్దుల వెంకట్రామయ్య, కె.స్టాలిన్, మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ గుంటక లక్ష్మీనారాయణ, ఏజీపీ టీఎల్ నరసింహారావు, ఎర్రమాజు ధనుంజయుడు, జె.శ్రీనివాసరావు, కరణం నరసింహారావు, రాయపూడి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

పేదల సంక్షేమానికి రూ.2.58లక్షల కోట్లు

ఎమ్మెల్యే జగన్‌మోహనరావు

నందిగామ టౌన్: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాలుగున్నరేళ్ల పాలనలో రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు, అగ్రవర్ణ పేదల సంక్షేమం కోసం రూ.2.58లక్షల కోట్లు ఖర్చు చేశారని నందిగామ ఎమ్మెల్యే మొండితోక జగన్‌మోహనరావు పేర్కొన్నారు. నందిగామ మండలంలోని పెద్దవరం, చందర్లపాడు మండలంలోని గుడిమెట్ల గ్రామాల్లో శుక్రవారం రాత్రి 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయా సచివాలయాల వద్ద ఏర్పాటు చేసిన సంక్షేమ పథకాల వివరాలతో కూడిన డిస్‌ప్లే బోర్డులను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే జగన్‌మోహనరావు మాటాడుతూ బడుగు, బలహీన వర్గాల ప్రజల అభ్యున్నతే ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమన్నారు. చంద్రబాబు తన ఐదేళ్ల పాలనలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల సంక్షేమ పథకాలకు కేవలం రూ.20వేల కోట్లను మాత్రమే ఖర్చు చేశారన్నారు. కానీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి మాత్రం తన నాలుగున్నరేళ్ల పాలనలో బడుగు, బలహీనవర్గాల సంక్షేమం కోసం చంద్రబాబు హయాంలో కంటే పదింతలు ఎక్కువ ఖర్చు చేశారని గుర్తుచేశారు. సంక్షేమ పథకాలు మాత్రమే కాకుండా బడుగులకు గత ప్రభుత్వాల హయాంలో దక్కని గౌరవం, సముచితస్థానాన్ని సైతం ఇచ్చారని కొనియాడారు. ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పతాకాలను ఆవిష్కరించారు. ఈకార్యక్రమాల్లో వ్యవసాయాభివృద్ధి సంస్థ డైరెక్టర్ మంగునూరు కొండారెడ్డి, నాయకులు సింగంశెట్టి నాగేశ్వరరావు, మల్లికార్జునరావు, బత్తిన వెంకటేశ్వరరావు, కర్ల రాము, చెన్నవరపు సుబ్బయ్య, వెంకట నారాయణ, లక్ష్మీకాంత్, అంకమ్మరావు, నాయకులు, కార్యకర్తలు, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

జగ్గయ్యపేట మండలంలో..

ధర్మవరప్పాడుతండా(జగ్గయ్యపేట): రాష్ట్రంలో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రజలు మెచ్చిన పాలన అందిస్తున్నారని వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ మండవ శ్రీనివాస్‌గౌడ్ పేర్కొన్నారు. మండలంలోని ధర్మవరప్పాడుతండాలో శుక్రవారం రాత్రి 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమాన్ని నిర్వహించారు. సచివాలయం వద్ద ఏర్పాటు చేసిన ఆయా పథకాల లబ్ధి వివరాలతో కూడిన డిస్‌ప్లే బోర్డును ఆయన ఆవిష్కరించారు. గ్రామపార్టీ కన్వీనర్ జ్వాలా, రామ్‌దాసు, శ్రీరాములునాయక్, కంబాల ఏకాశి, రవీంద్ర, పాండురంగారావు పాల్గొన్నారు.

నవాబుపేటలో..

నవాబుపేట(పెనుగంచిప్రోలు): ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు అందించిన ఘనత సీఎం జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని ఎంపీపీ మార్కపూడి గాంధీ, జెడ్పీటీసీ సభ్యురాలు వూట్ల నాగమణి పేర్కొన్నారు. నవాబుపేటలో వైఎస్సార్ సీపీ మండలాధ్యక్షుడు కనకపూడి భాస్కరరావు ఆధ్వర్యంలో శుక్రవారం 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమాన్ని నిర్వహించారు. సచివాలయం వద్ద అభివృద్ధి, సంక్షేమ పథకాల లబ్ధి వివరాలతో కూడిన డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమాన్ని రెండుకళ్లుగా భావించి రాష్ట్రాన్ని అన్నిరంగాల్లో ప్రగతిపథంలో నడిపిస్తున్న సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి అందరూ అండగా ఉండాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ గొర్రెముచ్చు మేరీ, ఎంపీటీసీ సభ్యురాలు మాతంగి శాంతకుమారి, మైనింగ్, పూసల కార్పొరేషన్ డైరక్టర్లు బత్తుల రామారావు, చేని కుమారి, బీసీసెల్ మండల కన్వీనర్ బత్తుల శ్రీనివాసరావు, ఏఎంసీ డైరక్టర్ తమ్మిశెట్టి సోమయ్య, గ్రామ నాయకులు గింజుపల్లి మధు, చింతా నాగేశ్వరరావు, దేరంగుల శ్రీనివాసరావు, బెజవాడ శ్రీనివాసరావు పాల్గొన్నారు.



గుడిమెట్లలో డిస్‌ప్లే బోర్డును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే జగన్‌మోహనరావు



జగ్గయ్యపేటలో డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరిస్తున్న నాయకులు

వత్సవాయి మండలంలో..

లింగాల(పెనుగంచిప్రోలు): వత్సవాయి మండలం లింగాల గ్రామంలో శుక్రవారం 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమం వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షుడు గుత్తా శంకరరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ముందుగా సంక్షేమ, అభివృద్ధి పథకాల వివరాలతో కూడిన డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపీపీ రమాదేవి, సచివాలయాల మండల కన్వీనర్ నాగేంద్రరెడ్డి, పోచవరం సర్పంచ్ హరికృష్ణారెడ్డి, సచివాలయ కన్వీనర్లు, నాయకులు పాల్గొన్నారు.

కంచికచర్ల మండలంలో..

కంచికచర్ల: విద్యా, వైద్యరంగాల్లో విప్లవాత్మక మార్పులు తెచ్చి చరిత్ర సృష్టించిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్‌మోహన్‌రావు కొనియాడారు. కంచికచర్ల సచివాలయం-2 పరిధిలో శుక్రవారం రాత్రి 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమాన్ని నిర్వహించారు. సచివాలయ పరిధిలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు సంబంధించి డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరించారు. అనంతరం ఎమ్మెల్యే జగన్‌మోహనరావు మాట్లాడుతూ పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు అందిస్తూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్ర ప్రజల మన్ననలు పొందుతున్నారన్నారు. మన రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్న విషయాన్ని అందరూ గమనించాలని కోరారు. సర్పంచ్ వేల్పుల సునీత, జెడ్పిటిసి సభ్యురాలు వేల్పుల ప్రశాంతి, పార్టీ మండల, పట్టణ కన్వీనర్లు నన్నపనేని నరసింహారావు, వేమ సురేష్ బాబు, గ్రామ సచివాలయాల మండల కన్వీనర్ చింతా రవీంద్రనాథ్, ఎంపీటీసీ సభ్యులు వేమ రోజా రమణి, మాడుగుల మధుబాబు, సహకార సంఘ అధ్యక్షుడు కాలవ పెదబాబు, నాయకులు వేల్పుల రమేష్, శివ, గోపినాయక్ పాల్గొన్నారు.



పెనుగంచిప్రోలు మండలం నవాబుపేటలో ..



కంచికచర్లలో..

జగనన్నతోనే పేదలకు న్యాయం

జగ్గయ్యపేట అర్బన్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాలుగున్నరేళ్ల పాలనలోనే రాష్ట్రంలో మునుపెన్నడూ లేనివిధంగా పేదలందరికీ న్యాయం జరిగిందని, రాజకీయాలకతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతున్నాయని పట్టణ సచివాలయాల కన్వీనర్ తుమ్మేపల్లి నరేంద్ర పేర్కొన్నారు. పట్టణంలోని 10వ సచివాలయం పరిధి నాగమయ్యబజారులో 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమాన్ని శుక్రవారం రాత్రి నిర్వహించారు. 20, 22వవార్డులకు సంబంధించి ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి వివరాలతో కూడిన డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరించారు. ప్రధాన కూడలిలో వైఎస్సార్ సీపీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సభలో తుమ్మేపల్లి నరేంద్ర మాట్లాడుతూ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మరొకసారి ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్రం అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుందన్నారు. జిల్లా చేనేత విభాగం అధ్యక్షుడు పెంటి శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రజలకు మేలు జరుగుతుంటే ప్రతిపక్ష పార్టీల నాయకులు తట్టుకోలేకపోతున్నారన్నారు. దొంగ ఓట్లతో గెలుపొందే నైజం టీడీపీ నాయకులకే చెల్లిందని విమర్శించారు. జిల్లా వక్ఫ్‌బోర్డు కార్యదర్శి జుబేర్ మాట్లాడుతూ అధికారంలో ఉన్నపుడు టీడీపీ నాయకులు ప్రజాసంక్షేమాన్ని గాలికొదిలేశారని విమర్శించారు. రానున్న ఎన్నికల్లో మరొకసారి ముఖ్యమంత్రి వైఎస్ జగనన్నను, ఎమ్మెల్యేగా ఉదయభానును గెలిపించడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో పార్టీ పట్టణ మహిళా అధ్యక్షురాలు ముసిని రాజ్యలక్ష్మి, ఎస్టీ విభాగం అధ్యక్షుడు బద్దునాయక్, సచివాలయ కన్వీనర్ పూల నాగరాజు, నాయకులు శ్రీనివాస బ్రహ్మం, కొంకిమళ్ల నాగరాజు, గుంటుపల్లి సీతారాములు, మోహన్‌రావు, సమీర్, జానీ, మౌలాలి పాల్గొన్నారు.

సాధికార యాత్ర ఆహ్వానపత్రిక ఆవిష్కరణ



మాట్లాడుతున్న ఎమ్మెల్సీ అరుణకుమార్

నందిగామ టౌన్: ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల ప్రజలందరి శ్రేయస్సే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అందించిన విజయాలను వివరించేందుకే రాష్ట్రవ్యాప్తంగా సామాజిక సాధికార బస్సు యాత్ర నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణకుమార్ తెలిపారు. స్థానిక వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సామాజిక సాధికార బస్సు యాత్రకు సంబంధించి మండలంలోని ముఖ్యనాయకులు, కార్యకర్తతో శుక్రవారం రాత్రి ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అరుణకుమార్ మాట్లాడుతూ ఈనెల 5వతేదీన నందిగామలో జరిగే బస్సు యాత్రను విజయవంతం చేయాలని కోరారు. మన ప్రభుత్వంలో జరిగిన మంచితో పాటు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల అభ్యున్నతికి అందించిన పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను వివరించి అందరూ ఈయాత్రలో పాల్గొనేలా చూడాలని సూచించారు. అనంతరం బస్సు యాత్ర ఆహ్వాన పత్రికను ఎమ్మెల్సీ ఆవిష్కరించారు. ప్రతి గ్రామంలో ఇంటింటికీ వెళ్లి సాధికార యాత్ర ఆహ్వాన పత్రికలను ప్రజలకు అందజేయాలని నాయకులు, కార్యకర్తలను కోరారు. కార్యక్రమంలో వ్యవసాయాభివృద్ధి సంస్థ డైరెక్టర్ మంగునూరు కొండారెడ్డి, ఎంపీపీ అరిగెల సుందరమ్మ, జడ్పీటీసీ సభ్యుడు గాదెల వెంకటేశ్వరరావు, ఎంపీటీసీ సభ్యుడు రామిరెడ్డి సీతయ్య, నెలకుదిటి శివనాగేశ్వరరావు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నేడు సచివాలయ భవనం ప్రారంభం

వత్సవాయి(పెనుగంచిప్రోలు): వత్సవాయి మండలం మక్కపేటలో నూతనంగా నిర్మించిన సచివాలయ భవనాన్ని శనివారం ప్రారంభిస్తున్నట్లు వైఎస్సార్‌సీపీ గ్రామ అధ్యక్షులు కనగాల రమేష్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి జగ్గయ్యపేట ఎమ్మెల్యే, ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను ముఖ్య అతిథిగా హాజరై భవనాన్ని ప్రారంభిస్తారని వివరించారు. మండలంలోని వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరుకావాలని రమేష్ కోరారు.

ఎయిడ్స్ మహమ్మారిని తరిమికొడదాం



పేటలో ర్యాలీని ప్రారంభిస్తున్న జడ్జి శోభారాణి



ర్యాలీలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జగన్‌మోహనరావు



ర్యాలీలో పాల్గొన్న కేవీఆర్ విద్యార్థులు, అధ్యాపకులు

జగ్గయ్యపేట అర్బన్: సమాజ గమనాన్ని అస్థిరపరుస్తున్న ఎయిడ్స్ మహమ్మారిని తరిమికొట్టేందుకు ప్రతిఒక్కరూ కృషిచేయాలని జగ్గయ్యపేట అడిషినల్ జూనియర్ సివిల్ జడ్జి ఎం.శోభారాణి పిలుపునిచ్చారు. ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం పట్టణంలోని నిర్వహించిన అవగాహన ర్యాలీని ఆమె ప్రారంభించారు. అనంతరం ప్రభుత్వాసుపత్రిలో జరిగిన అవగాహన సదస్సులో జడ్జి శోభారాణి మాట్లాడుతూ మానవతప్పిదాలు ఎయిడ్స్ వ్యాప్తికి కారణమవుతున్నాయని, ఆరోగ్యవంతమైన సమాజం కోసం ప్రతి ఒక్కరు క్రమశిక్షణాయుత జీవనవిధానాన్ని అవలంభించాలని కోరారు. హాస్పిటల్ సూపరింటెంట్ ఆళ్ల హరీష్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎ.కాంతారావు, మాజీ అధ్యక్షుడు ధనుంజయుడు, ఎస్ఐ బీవీ.రామారావు, ఆస్పత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు కఠారి హరిబాబు, ఐసీటీసీ కౌన్సిలర్ టి.సుజాత, ఎల్‌టీతిరుమలరావు, స్వచ్ఛంద సంస్థ శ్రేయస్సు సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశవర్కర్లు, ఆస్పత్రి సిబ్బంది రవి, రుక్మిణి, కృష్ణవేణి, వెంకటరమణ, నర్సింగ్ విద్యార్థులు పాల్గొన్నారు.

నందిగామలో..

నందిగామ టౌన్: ఎయిడ్స్ వ్యాధిని నిర్మూలించలేకపోయినప్పటికీ అవగాహన కలిగి ఉండటం ద్వారా వ్యాధిని నివారించవచ్చని నందిగామ ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్‌మోహనరావు పేర్కొన్నారు. అంతర్జాతీయ ఎయిడ్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక ప్రభుత్వాస్పత్రి వైద్యాధికారులు, సిబ్బంది, పాఠశాల విద్యార్థులతో కలిసి పట్టణంలోని ప్రధాన వీధుల్లో శుక్రవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఎమ్మెల్యే జగన్‌మోహనరావు మాట్లాడుతూ లెట్ కమ్యూనిటీ లీడ్ నినాదంతో ప్రతిఒక్కరి భాగస్వామ్యంతో ఎయిడ్స్‌వ్యాధిని నివారించవచ్చన్నారు. విద్యార్థి దశ నుంచే ఉపాధ్యాయులు వారికి చక్కటి అవగాహన కల్పిస్తే భవిష్యత్తులో మంచి ఫలితాలు సాధించవచ్చని వివరించారు. ప్రభుత్వాస్పత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ గుడివాడ సాంబశివరావు, మున్సిపల్ వైస్‌చైర్మన్ పాకాలపాటి కిరణ్, దొంతిరెడ్డి దేవేందర్‌రెడ్డి, చిరుమామిళ్ల చైతన్యకుమార్, వైద్యాధికారులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

కేవీఆర్ కళాశాల ఆధ్వర్యంలో..

నందిగామ: ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని పట్టణంలోని కేవీఆర్ కళాశాల ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పులగం రాయప్ప మాట్లాడుతూ అవగాహన ద్వారా ఎయిడ్స్ వ్యాధిని నిర్మూలించవచ్చని సూచించారు. ర్యాలీలో అధ్యాపకులు పిచ్చేశ్వరరావు, కిషోర్, మధుసూదనరావు, రజనీకాంత్, నాగేశ్వరరావు, విద్యార్థులు పాల్గొన్నారు.



పెనుగంచిప్రోలులో ర్యాలీ చేస్తున్న వైద్య, ఆరోగ్య సిబ్బంది

పెనుగంచిప్రోలు మండలంలో..

పెనుగంచిప్రోలు: ఎయిడ్స్ వ్యాధి నిర్మూలన కోసం ప్రభుత్వం ప్రజల్లో విస్తృత అవగాహన కల్పిస్తోందని వైద్యాధికారి సృజన తెలిపారు. ప్రపంచ ఎయిడ్స్ వ్యాధి నివారణా దినోత్సవాన్ని పురస్కరించుకుని పెనుగంచిప్రోలులో శుక్రవారం ర్యాలీ నిర్వహించారు. ఆరోగ్య సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

వత్సవాయిలో....

మండలకేంద్రం వత్సవాయిలో ప్రపంచ ఎయిడ్స్ నివారణ దినోత్సవం సందర్భంగా స్థానిక ప్రాథమిక ఆరోగ్యకేంద్రం ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఎయిడ్స్ నిర్మూలనకు పాటించాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వైద్యాధికారి సుష్మాప్రియదర్శిని, ఆరోగ్య సిబ్బంది, ఆశ వర్కర్లు, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

అభివృద్ధే ధ్యేయంగా జగనన్న పాలన

నందిగామ టౌన్: వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన నాటినుంచి అభివృద్ధే ధ్యేయంగా పాలన సాగిస్తున్నారని నందిగామ ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్‌మోహనరావు పేర్కొన్నారు. పట్టణంలోని 19వవార్డు హనుమంతుపాలెంలో శుక్రవారం ఆయన గడపగడపకు మనప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. వార్డులోని ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. పథకాల అమలు తేదీలతో కూడిన క్యాలెండర్‌ను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జగన్‌మోహనరావు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలను సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నిరకాలుగా అభివృద్ధి చేసి గాంధీజీ కలలుగన్న గ్రామస్వరాజ్యాన్ని స్థాపించారన్నారు. ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల అభ్యున్నతికి ఇప్పటి వరకు ఏప్రభుత్వం తీసుకోని చర్యలు జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం తీసుకుందన్నారు. ప్రతి పథకంలో మహిళలను భాగస్వాములను చేస్తూ సీఎం జగనన్న మహిళా పక్షపాతిగా పేరుగాంచినట్లు చెప్పారు. ప్రజలకు మంచి చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి అండగా ఉండి రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీకి మద్దతు పలికి అఖండ విజయాన్ని అందించాలని కోరారు. నందిగామ నియోజకవర్గ అభివృద్ధికి తాను శక్తివంచన లేకుండా కృషిచేస్తున్నట్లు చెప్పారు. కౌన్సిలర్ మందా మరియమ్మ, మున్సిపల్ వైస్‌చైర్మన్ పాకాలపాటి కిరణ్, ఏఎంసీ చైర్మన్ మహ్మద్‌మస్తాన్, పార్టీ పట్టణ కన్వీనర్ దొంతిరెడ్డి దేవేందర్‌రెడ్డి, నాయకులు గాడిపర్తి వెంకట నారాయణ, చాపల మల్లికార్జునరావు, కర్రి రవీంద్ర, పాములపాటి రమేష్, కమిషనర్ డాక్టర్ జయరాం, ఏఈ ఫణి శ్రీనివాస్, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.



హనుమంతుపాలెంలో ప్రభుత్వ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే జగన్‌మోహనరావు

ఘనంగా సెమీక్రిస్మస్ వేడుకలు

నందిగామ టౌన్: క్రీస్తు సందేశాన్ని త్రికరణశుద్ధితో విన్నవారి హృదయాలు పరివర్తన చెందుతాయని నందిగామ ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్‌మోహనరావు పేర్కొన్నారు. పట్టణంలోని పాత బైపాస్ రోడ్డులోని షాలేము ప్రార్థనా మందిరంలో నేషనల్ క్రిస్టియన్ కౌన్సిల్ ఆధ్వర్యంలో శుక్రవారం సెమీక్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే జగన్‌మోహనరావు ప్రత్యేక ప్రార్థనలు చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే జగన్‌మోహనరావు మాట్లాడుతూ ప్రేమ, సహనం, జాలి తదితర అంశాలకు క్రైస్తవమతం కట్టుబడి ఉందన్నారు. క్రీస్తు బోధించిన సద్గుణాలను పూర్తిస్థాయిల్లో ప్రజల్లోకి తీసుకెళ్లి సన్మార్గంలో నడుచుకునేలా ప్రతిఒక్కరు కృషి చేయాలని సూచించారు. ముందుగా దైవసేవకులతో కలిసి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన క్రిస్మస్ కేక్ కట్ చేశారు. అనంతరం దైవసేవకులు ఎమ్మెల్యేను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఎన్‌సీసీ రాష్ట్ర అధ్యక్షుడు బొక్కా జార్జిముల్లర్, సభ్యులు మట్టా ప్రసాద్, గంటా విజయ్‌కుమార్, పాల్ శంకర్ రెడ్డి, హనోక్, జక్రయ్య, జయరాజు, విజయ్, శ్యాంపాల్ పాల్గొన్నారు.



కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే, దైవసేవకులు

క్రీడలను ప్రోత్సహించేందుకే ఆడుదాం..ఆంధ్రా

పెనుగంచిప్రోలు: రాష్ట్రంలో క్రీడాకారులను ప్రోత్సహించేందుకే రాష్ట్రప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఆడుదాం..ఆంధ్రా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎంపీపీ మార్కపూడి గాంధీ, జెడ్పీటీసీ సభ్యురాలు వూట్ల నాగమణి తెలిపారు. ఈ పోటీల నిర్వహణకు సంబంధించి పాఠశాలల్లోని క్రీడా మైదానాలను శుక్రవారం వారు పరిశీలించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలోనే అతి పెద్ద క్రీడా టోర్నీని ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఈనెల 15వతేదీ నుంచి రాష్ట్రంలో నిర్వహించేందుకు ప్రణాళికలు రూపొందించారన్నారు. 15ఏళ్లు నిండిన వారు ఈపోటీల్లో పాల్గొనవచ్చన్నారు. ఎంపీడీవో శ్రీహర్షసాయి మాట్లాడుతూ కబడ్డీ, క్రికెట్, ఖోఖో, వాలీబాల్, బ్యాడ్మింటన్ తదితర క్రీడల్లో పాల్గొనదలచినవారు ఈనెల 13వతేదీలోగా ఆన్‌లైన్ పోర్టల్, టోల్‌ఫ్రీ నంబర్ 1902 ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. గ్రామ స్థాయిలో డిసెంబర్ 15నుంచి 20వ తేదీ వరకు, మండల స్థాయిలో 21 నుంచి జనవరి 4వతేదీ వరకు నిర్వహిస్తామన్నారు. పెద్దసంఖ్యలో క్రీడాకారులు పాల్గొనాలని కోరారు. మండల పరిషత్ కార్యాలయ ఏవో సిద్ధారెడ్డి, పీడీ వెంకటరమణ, నాయకులు కీసర లోకేశ్వరరావు, బెజవాడ శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపీపీ గాంధీ, పక్కన జెడ్పీటీసీ నాగమణి, ఎంపీడీవో హర్షసాయి

దివ్యాంగుడికి ట్రై సైకిల్ పంపిణీ

పెనుగంచిప్రోలు: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం అనిగండ్లపాడుకు చెందిన దివ్యాంగుడు కోట కాశయ్యకు ట్రై సైకిల్‌ను అందజేశారు. విప్ సామినేని ఉదయభాను సూచనల మేరకు ట్రైసైకిల్ అందించినట్లు ఎంపీపీ గాంధీ తెలిపారు. ఎంపీడీవో శ్రీహర్షసాయి, జెడ్పీటీసీ సభ్యురాలు వూట్ల నాగమణి, వైఎస్సార్‌సీపీ మండలాధ్యక్షుడు కనకపూడి భాస్కరరావు, సొసైటీ అధ్యక్షుడు పిడికిటి కోటేశ్వరరావు, ఎంపీటీసీ సభ్యుడు కీసర లోకేశ్వరరావు, నాయకులు కొత్తపల్లి పెంటయ్య, గంగూరి ప్రసాద్, బోశెట్టి బ్రహ్మం, బెజవాడ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఇళ్ల నిర్మాణాల పురోగతిపై సమీక్ష

నందిగామ: జగనన్న మోడల్ కాలనీల్లో గృహ నిర్మాణాల పనులు మరింత వేగవంతమయ్యేలా చూడాలని మున్సిపల్ కమిషనర్ డాక్టర్ జయరాం సూచించారు. మున్సిపల్ కార్యాలయ సమావేశ మందిరంలో శుక్రవారం సాయంత్రం పట్టణ పరిధిలోని జగనన్న లేఅవుట్లలో చేపట్టిన ఇళ్ల నిర్మాణ పనులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ జయరాం మాట్లాడుతూ పట్టణ పరిధిలోని అనాసాగరం, మునగచర్ల, హనుమంతుపాలెం లేఅవుట్లలోని లబ్ధిదారులు త్వరితగతిన ఇళ్ల నిర్మాణాలను పూర్తిచేసుకునేలా చూడాలని గృహనిర్మాణశాఖ, సచివాలయ సిబ్బందికి సూచించారు. సమావేశంలో గృహ నిర్మాణశాఖ ఏఈ ప్రసాద్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



శివగిరిపై కార్తిక పూజలు

మొగల్రాజపురం(విజయవాడ తూర్పు): స్థానిక శివగిరిపై కార్తిక మాసం సందర్భంగా శుక్రవారం శివలింగానికి రుద్రాభిషేకం, కుంకుమార్చన, సహస్ర లింగార్చన, రుద్రహోమం, ప్రదోష పూజ, శివకల్యాణం జరిగాయి. భవానీ దీక్షలు ధరించిన హిజ్రాలు శివగిరిని సందర్శించి శివలింగానికి అభిషేకాలు నిర్వహించారు. భక్తులకు అన్నదానం చేశారు.